13వ పాఠం మార్చి 19-25

# సహోదర ప్రేమ నిలువరముగా ఉండనీయుడి

**సబ్బాతు మధ్యాహ్నము** **మార్చి 19**

**ఈ వారమునకు చదువ వలసిన వాక్యములు : హెబ్రీ 13; రోమా 12:13; ఎఫెసి 5:3-5; 1పేతురు 5:1-4; హెబ్రీ 2:9; 4:16; గలతీ 2:20.**

**కంఠతవచనము : " సహోదర ప్రేమ నిలువరముగా ఉండనీయుడి" (హెబ్రీ 13:1).**

హెబ్రీ 13 పౌలు యొక్క మందలింపుతో ముగుస్తుంది. "సహోదర ప్రేమ నిలువరముగా ఉండనీయుడి" (హెబ్రీ 13:1). మనమందరము రాజు ప్రధానయాజకుడైన యేసు యొక్క కుటుంబ సభ్యులముగా ఉన్నాము. మనము ఆయన సహోదరులము, సోదరీమణులమైయున్నాము గ్రంథకర్తయైన పౌలు ఇక్కడ ప్రతివారు యేసుతో వారి వారి సంబంధములు కొనసాగించుకొనుచూ రక్షణ కొరకు వ్యక్తిగతముగా ప్రయాస పడవలసియున్నదని చెప్పుట లేదు గాని ఒక కుటుంబముగా కలిసి రక్షింపబడాలనే ఉద్దేశమును ఆయన ప్రోత్సహించుచున్నాడు. మన కొరకు యేసు చేసే పరిచర్య సహోదర ప్రేమతో చేయుచున్నాడని పౌలు వివరిస్తున్నాడు. ఆయన మనలను "సహోదరులని పిలుచుటకు ఆయన సిగ్గుపడుట లేదు" (హెబ్రి 2:11). అందుచేత విశ్వాసులు వారికి ఏమి చేసెనో ఆవిధముగానే వారును చేయవలసియున్నారు.

ఈ పత్రికంతటిలో సహోదర ప్రేమను ప్రోత్సహించినట్లు కనిపిస్తుంది. "ఒకనికొకడు బుద్ది చెప్పుకొనుడి" మీలో ఎవడైనను దేవుని కృపను పొందకుండా తప్పిపోవునేమో చూచుకొనుడి" (హెబ్రి 3:13; 10:24, 25; హెబ్రి 12:15-17) 13వ అధ్యాయములో అనేకమైన విషయాలు చేర్చబడి యున్నవి. ఆతిథ్యము చేయ మరవకుడి (హెబ్రి 13:2). బంధకములలో ఉన్నవారిని జ్ఞాపకము చేసుకొనుడి లేక దర్శించుడి (హెబ్రి 13:3). వివాహమును ఘనమైనదిగా ఎంచవలెను (హెబ్రి 13:4). ధనాపేక్ష లేని వారై యుండుడి (హెబ్రీ 13:5,6) సంఘములో మీపై నాయకులుగా ఉన్న వారిని జ్ఞాపకముంచుకొనుడి మరియు విధేయత చూపించండి. (హెబ్రి 13:7-17) మరియు గ్రంథకర్తను గురించి కూడా ప్రార్ధన చేయుడి (హెబ్రి 13:18, 19).

- మార్చి 26, సబ్బాతు దినమున ఈ పాఠమును అధ్యయనము చేయుటకు సిద్దపడుడి.

ఆదివారం మార్చి 20

## దేవుని ప్రజలకు ఆతిథ్యమియ్యుడు

**హెబ్రి 13:1,2; రోమా 12:13; 1తిమోతి 3:2; తీతు 1:8; 1పేతురు 4:9 చదువుడి. ఆదిమ సంఘములో ఆతిథ్యము చేయుటలో వారి పాత్ర ఏమిటి?**

క్రైస్తత్వము యాత్రీకుల ఉద్యమమునకు చెందినదై వారు క్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు ఆతిథ్యమివ్వడములో పాల్గొనే పద్దతి ఆ ఉద్యమములో ఉండెడిది. ఆతిథ్యము ఇచ్చుట "మరచిపోవద్దు" అనే హెచ్చరిక ద్వారా ఎవరైనా తిరస్కారానికి దూషణకు గురైన యెడల అట్టి వారికి ఆతిథ్యమిచ్చుట ద్వారా ఆదరించాలని దాని అర్థమైయుంది. ఉద్దేశపూర్వకముగా ఎవరిని నిర్లక్ష్యము చేయకూడదు అనే నియమము అందులో దాగియుంది.

తోటి విశ్వాసుల యెడల ఆతిథ్యము చూపాలనే దానికంటె విశ్వాసులు అన్యదేశస్తులను లేక అపరిచితుల యెడల ఆతిథ్యమును చూపాలి. ఆ విధముగా చేయుట ద్వారా వారికి తెలియకుండానే దేవదూతలకు పరిచర్య చేసిన వారౌతారని వాక్యము చెప్పుచున్నది (హెబ్రి 13:12). పౌలు ఆవిధముగా మాట్లాడినప్పుడు అబ్రహామును మరియు శారాయిని దర్శించిన ముగ్గురు మనుష్యులను గూర్చి ఉదాహరణగా పౌలు తీసుకొనియుంటాడు. (ఆదికాం 18:2-15) ఆతిథ్యము చేయుట అనగా ఇతరులతో మన సంపదను పంచుకొనవలసి యున్నాము. వారితో కలిసి శ్రమపడవలసియున్నాము (హెబ్రి 2:10-18).

చెరసాలలో ఉన్న వారి యెడల సహోదర ప్రేమ చూపటమంటే, విశ్వాసులు వారిని జ్ఞాపకము చేసుకొని వారి కొరకు ప్రార్థన చేయుటయే గాక వారికి వస్తు రూపేణ, భావావేశపూరితమైన సహకారం అందించవలసియున్నది. చెరసాలలో ఉన్న వారిని ఉద్దేశ పూర్వకంగా ఆదరించరు. అట్టి వారికి సహాయపడే వారిని సమాజము నిందించే ప్రమాదము కూడా ఉంది. వారిని వెలివేసే పరిస్థితి కూడా ఉంటుంది (హెబ్రి 10:32-34) అయితే ఖైదీలో ఉన్న వారిని కరుణించి ఆదరించవలసిన బాధ్యత విశ్వాసుల మీద ఉందని పౌలు గుర్తు చేస్తున్నాడు.

ఖైదీల విషయములో పౌలు మాట్లాడుతూ మొదటగా "ఒక విధముగా చూచితే మీరు నిందలను బాధలను అనుభవించుటచే పదిమందిలో ఆరడిపడితిరి. మరొక విధముగా చూస్తే వాటిననుభవించిన వారితో పాలివారైతిరి (హెబ్రీ 10:33). రెండవదిగా శ్రమ అనుభవించుట మేలని మోషే యొక్క ఉదాహరణను బట్టి నేర్చుకొనవచ్చును. మోషే పెద్దవాడైనపుడు విశ్వాసమును బట్టి ఐగుప్తు ధనముకంటె క్రీస్తు విషయమైన నింద గొప్పదని భావించెను (హెబ్రీ 11:25). చివరిగా పౌలు సహోదర ప్రేమలో ఉన్న లక్ష్యమును గూర్చి

మాట్లాడాడు. మీరు కూడా శరీరముతో ఉన్నారు గనుక ఆ విశ్వాసులను ఎదుర్కొనుచున్నారు కాబట్టి అన్ని విషయాలలో ఆదుకోవలసిన బాధ్యత తోటి సహోదరులుగా విశ్వాసులను హెచ్చరించాడు.

**చెరసాలలో ఉన్న వారు సంఘ సభ్యులైనా లేక ఇతరులైనా వారికి (హెబ్రీ 13:3) ఇంకా ఏమి చేయగలము?**

**సోమవారం** **మార్చి 21**

## ధనాపేక్ష మరియు లైంగికపరమైన చెడు నడత

**హెబ్రి 13:4,5; లూకా 6:10-18; 1కొరింథి 5:1; ఎఫెసి 5:3-5; కొలస్సి 3:5 చదువుడి. ఈ వాక్యాలలో ఏ రెండు పాపాలకు ఒకదానితో ఒకటి సంబంధం కలదు?**

పౌలు సహోదర ప్రేమను గూర్చి చర్చించుచు, లైంగికపరమైన చెడు నడత దురాశ ఈ రెండు విషయాలు సహోదర ప్రేమను ఘోరముగా ఆటంకపరచేవిగా ఉంటాయి. నిజానికి నూతన నిబంధన గ్రంథకర్తలు మరియు పురాతన కాలపు పెద్దలు ఈ రెండు విషయాల మధ్య ఉన్న సంబంధము గూర్చి మాట్లాడారు.

వివాహమును ఘనముగా ఎంచమని పౌలు మాట్లాడేటప్పుడు దానికి విలువ లేనట్లు చేయకూడదని దాని భావమైయున్నది. చేయకూడదు లేక మానుకొనుటనగా వివాహములో చేసుకొనే ప్రమాణాలను మీరుట గాని చేయకూడదనియు సరియైన హేతువు లేకుండా వివాహమును రద్దు చేసుకొనుట లేక విడాకులు తీసుకొనుట మానాలని భావము (మత్త 19:9 పోల్చుకొని చూడుడి). పానుపు నిష్కల్మషమైనదిగా ఉండవలెను అనగా అపవిత్రమైన లైంగిక సంబంధాలు "వేశ్యాసంగులు" అనే పదము నూతన నిబంధన గ్రంథములో అన్ని రకాలైన లైంగిక చెడు నడతలను గూర్చి అని అర్థము (1కొరింథి 5:9-11; 1కొరింథి 6ం9,10; ఎఫెసి 5:5; 1తిమో 1:9,10; ప్రకటన 21:8; 22:15). వీటికి మించి గ్రీకో-రోమను సమాజము లైంగికపరమైన నీతి విషయములో విలువలను దిగజార్చివేసారు. విచ్చలవిడితనమైన ద్వంద్వ నీతిని అనుసరించారు. దీని ప్రకారము అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పురుషులు వారి చెడు అలవాట్లను సాగించవచ్చనే వెసులుబాటు కల్పించారు. అయితే దేవుడు వేశ్యాసంగులకును, వ్యభిచారులకును తీర్పు తీర్చునని పౌలు హెచ్చరించాడు. విశ్వాసులు వారి సొంత నీతి విషయములో సామాజిక సంప్రదాయాలను మాదిరిగా తీసుకొనకూడదు.

గ్రీకో-రోమా ప్రపంచములో, అన్ని పాపాలకు లేక దురలవాట్లకు, "ధనాపేక్ష" మూలకారణముగా పేర్కొనబడింది. ఎందుకనగా ధనాపేక్ష సమస్త కీడులకు మూలము"

(1తిమోతి 6:10)అని పౌలు వ్రాస్తున్నాడు.

ఈ పాపానికి పరిష్కారమును పౌలు తన పత్రికలో పొందుపరిచాడు. మొదటగా వారికి కలిగియున్న దానితో "సంతృప్తి చెందాలి" (2కొరింథి 9:8; ఫిలిప్పి 4:11, 12 చూడుడి). ముఖ్యముగా క్రైస్తవులు దేవుని వాగ్దానమును నమ్మి దానిని అంటి పెట్టుకొని యుండాలి. "నిన్ను ఏమాత్రము విడువను నిన్ను ఎన్నడు ఎడబాయను అని దేవుడే చెప్పెను గదా" (హెబ్రి 13:5). ఈ వాగ్దానమును దేవుడు అనేకచోట్ల, అనేక సందర్భాలలో తన ప్రజలకిచ్చాడు. నేడు అది మనకు కూడా వర్తిస్తుంది (ఆదికాం 28:15; ద్వితి 31:6,8; యెహోషు 1:5; 1కొరింథి 28:20). అందుచేత విశ్వాసులు దేవుని వాగ్దానమునకు కీర్త 118:6లోని మాటలతో వారి నమ్మకాన్ని తెలియపర్చాలి" యెహోవా నా పక్షముననున్నాడు. నేను భయపడను. నరులు నాకేమి చేయగలరు? తనను శత్రువులు వెంటాడుచున్నపుడు దేవుని మీద నమ్మకాన్ని పెట్టుకొని ముందుకు సాగిన తన అనుభవమును బట్టి కీర్తనీయుడు 118 కీర్తనను వ్రాసాడు.

**లైంగిక పవిత్రతను ఈ నవీన సమాజము ఎట్లు నిర్లక్ష్యము చేస్తుంది. ఎట్లా ధనాపేక్షను ప్రోత్సహిస్తుంది? ప్రమాదకరమైన ఈ రెండు పాపాలు ఏవిధంగా ఎదుర్కొనగలము?**

మంగళవారం　　　　　　　　　　　　　　　　　　　మార్చి 22

## మీ నాయకులను జ్ఞాపకము చేసుకొనుడి

**హెబ్రీ 13:7-17 చూడుడి. మన నాయకులతో ఎటువంటి సంబంధం ఉండాలి?**

సంఘ నాయకులను గౌరవించి, విధేయత చూపించమని విశ్వాసులను హెబ్రి 13:7-17 ద్వారా పౌలు హెచ్చరించెను. "జ్ఞాపకముంచుకొనుడి" అనే ఆహ్వానముతో ఆ హెచ్చరికను ఆరంభించి గత కాలములో వారికి దేవుని వాక్యమును బోధించిన వారిని జ్ఞాపకముంచుకొనుడి మరియు నేటి నాయకులకు విధేయులై యుండుడి" అని ముగించెను (హెబ్రి 13:7) గత కాలపు నాయకులు అనగా మొదటగా వారికి వాక్యమును బోధించి సంఘమును స్థాపించిన వారిని "జ్ఞాపకముంచుకొనుడి" అంటే కేవలము ఏవో కొన్ని మాటలు వారిని గూర్చి చెప్పి గౌరవించడమే కాకుండా అనుసరించిన విశ్వాసమును కూడా పాటించవలసి యున్నాము.

పౌలు ఈ విషయములో సంఘ వ్యవస్థాపకులను విశ్వాసమును ప్రకటించిన వారిని, వారి విశ్వాసమును అనుసరించి జీవించిన వారిని యేసుతో సహా అందరిని జ్ఞాపకము చేసుకొని హెబ్రి 11లో విశ్వాసవీరులను గూర్చి ఒక జాబితాను వ్రాసాడు. హెబ్రీ 12లో

యేసు యొక్క మాదిరిని గూర్చి వ్రాసాడు. “యేసు క్రీస్తు నిన్న నేడు, ఒక్కటే రీతిగా ఉన్నాడు. అవును యుగయుగములకును ఒక్కటే రీతిగా ఉన్నాడు” (హెబ్రీ 13:8). సవయానుకూలమైన బోధనలను చేయుచు “నానా విధములైన” అన్య బోధలను బోధించుచున్న అబద్ధ బోధకులకు భిన్నముగా యేసు ఒక్కడే నిలబడెను (హెబ్రీ 13:9).

హెబ్రీ 13:7లో సంఘ నాయకులను జ్ఞాపకముంచుకొనమని చెప్పిన విషయము విభాగము యొక్క ముగింపునకు వచ్చేసరికి ఇంకా ఎక్కువ బలముగా వ్రాయుట జరిగింది. విశ్వాసుల నిమిత్తమై వారి పరిచర్య చేస్తారు. కాబట్టి వారు వారి నాయకులకు సంపూర్ణ విధేయతను చూపించవలసియుంది. సంఘ నాయకులు కాపరులుగాను లేక పాదురులుగాను సంఘము యొక్క ఆధ్యాత్మిక ఎదుగుదల కొరకు, సంఘ క్షేమము కొరకు, పరిచర్య చేయుచు వారి యొక్క ఆధ్యాత్మిక స్థితిని గూర్చి దేవునికి లెక్క అప్పగించనైయున్నారు (1పేతురు 5:1-4;1కొరింథి 3:10-15 చూడుడి). అందును బట్టి నేడు మన సంఘముల విషయములోను మన క్రైస్తవ శాఖ (డినామినేషనల్ యొక్క విభాగాలను ఈ నియమము వర్తిస్తుంది).

ఈ నాయకులు “గొఱ్ఱెలకాపరియైన యేసు క్రింద” మన సంఘనాయకులు కూడా కాపరులవలె పనిచేయుచున్నారు (హెబ్రీ 13:20). నాయకుల పక్షమున వారు విశ్వాసులను సంరక్షించే విషయములోను వారి విశ్వాస్యత అదే సమయములో విశ్వాసులైన సంఘ సభ్యులు నాయకుల యెడల నమ్మకము, విధేయత కనుపర్చినపుడు వచ్చే ఫలితము ఆనందముగా ఉంటుంది. నాయకులు, కాపరులు వారు దేవునికి సంఘమును గూర్చి విజ్ఞాపన చేయునప్పుడు బాధా హృదయముతో కాకుండా ఆనందముతో నివేదిస్తారు.

**నాయకుడు -సంఘ సభ్యుడు వీరివురు మధ్య మంచి బాంధవ్యము నెలకొల్పబడునట్లు బలపడునట్లు మీ సంఘములోను, ప్రపంచమంత యావత్తుగా మీరేమి చేయగలరు?**

**బుధవారం** **మార్చి 23**

## నానావిధాలైన అన్యబోధలను గూర్చి జాగ్రత్తగా ఉండుడి

**హెబ్రీ 13:9; 2:9; 4:16 మరియు 6:19, 20 చదువుడి. కృప ఎక్కడ లభ్యమగును? మన హృదయములు ఏవిధముగా బలపర్చబడును?**

అబద్ధ బోధలకును మరియు భోజన పదార్థములకు మధ్యనున్న సంబంధమును గూర్చి హెబ్రీ 13:9 చర్చించుచున్నది. అయితే ఇక్కడ పవిత్రమైన అపవిత్రమైన భోజన పదార్థాలను గూర్చి చర్చ జరుగుట లేదు. ఎందువలన?

ముందుగా ఈ పత్రికలో పౌలు పవిత్రమైన మరియు అపవిత్రమైన భోజన పదార్థములను మరియు వాటిలో ఉన్న తారతమ్యాలను గూర్చి మాట్లాడుట లేదు. అపో.కా.15 నుండి మనకు తెలిసిన విధముగా, కృప ద్వారానే రక్షింపబడుదుమని ఆదిమ క్రైస్తవ సంఘము రూఢిపరచినది. (అపో.కా.15:19, 20). పవిత్రమైన మరియు అపవిత్రమైన ఆహార నియమాలు మరియు ఇతర బైబిలు సంబంధమైన నియమములు "కృప"కు వ్యతిరేకము కాదు. వాస్తవానికి నూతన ఒడంబడికలో (నిబంధనలో) ధర్మశాస్త్రము హృదయములో లిఖించబడినదని పౌలు వాదించుచున్నాడు (హెబ్రి 8:10-12). ఉన్నతమైన మరియు యేసు యాజకత్వము వహించి చేసిన మధ్యవర్తిత్వ పరిచర్యలో చేసిన బలియర్పణ, లేవీయుల యాజకత్వ మధ్యవర్తిత్వంలో చేసిన జంతువుల బలియర్పణలు కొట్టి వేయబడినవి. గ్రంథకర్తయైన పౌలు చాలా విపులముగా వివరించాడు (హెబ్రి 8:4,5; 10:1-18).

రెండవ విషయానికొస్తే ఏదో రీతిగా కృపను సంపాదించుకోవాలనే ఆశతో లేక వారి సొంత యోగ్యతతో కృపను సంపాదించాలని మానవులు చేయుచున్న ప్రయాసను పౌలు విమర్శించుచున్నాడు. కాని భోజన పదార్థాలను గూర్చి కాదు అని ఈ వాక్యము వెల్లడి చేయుచున్నది (హెబ్రి 13:9). ఒకవేళ ఆయన తొలి విశ్వాసులను ఉద్దేశించి యూదయ మతాచారములతో లేక ఇతర పూజా కార్యక్రమాలలో పాల్గొనకూడదనియు, ఈవిధమైన భోజనములను స్వీకరించుట వలనను లేక అన్యమతాచారములలో పాల్గొనుట ద్వారా దేవుని కృపను సంపాదించలేమనియు కేవలం యేసు చేసిన బలియర్పణయు ఆయన సిలువ మీద నిర్వహించిన యాజకత్వపు మధ్యవర్తిత్వము వలన మాత్రమే కృప లభించునని తొలి విశ్వాసులు ప్రోత్సహించారు. విశ్వాసులకు ఒక బలిపీఠమున్నది. (హెబ్రీ 13:10). క్రీస్తు యొక్క సిలువ నుండి వచ్చు ఆహారమును వారు భుజింతురు (యోహా. 6:47-58). హెబ్రీ పత్రిక ద్వారా కృప అనునది దేవుని సింహాసనము నుండి వచ్చును. హెబ్రీ 4:16 క్రీస్తు యొక్క మధ్యవర్తిత్వ సేవ వలన లభించే కృప నిశ్చలమును స్థిరమునైయుండి అవి మన ఆత్మకు లంగరు వలె ఉండును (హెబ్రి 6:19, 20). ఈ వాక్యము హెబ్రి 4:16తో పోల్చండి. ఇట్టి కృపను క్రీస్తు యొక్క బలియర్పణ ద్వారా పొందినచో అది మనలను స్థిరపరచి, నూతన సిద్దాంతాలతో స్థాపించబడము. (హెబ్రీ 13:9) దేవుని యొద్ద నుండి వైదొలగిపోము (హెబ్రి 2:1).

**క్రీస్తు అర్పించిన అర్పణను గూర్చి ఆలోచించుడి. యేసునందున్న సువార్త కృప తప్ప మరే ఇతర అర్పణల ద్వారా దానిని పొందలేమని ఎందుకనుకోవాలి?**

గురువారం మార్చి 24

## పాళెము వెలుపల ఉన్న యేసు నొద్దకు వెళ్లుము

**హెబ్రీ 13:10–14; మార్కు 8:34; మత్తయి 10:38; లూకా 14:27; గలతీ 2:20 చదువుడి. పాళెము వెలుపల యేసు నొద్దకు అనగా నేమిటి?**

ఇశ్రాయేలీయులు నివాసమున్న పాళెము వెలుపల ఉన్న స్థలము చాలా మలినమైనది. బలియర్పించిన తరువాత ఆ పశువు యొక్క మొండెమును ఆ చోట కాల్చివేయబడును (లేవి 4:12) తెల్ల పొడ (కుష్టు వ్యాధి)గల వారు కూడా పాళెము వెలుపలే జీవించాలి. (లేవి 13:46) అక్కడనే శపించబడినవారు, దేవుని నామమును దూషించే వారిని పాళెము వెలుపలనే మరణ శిక్ష నొందవలెను (లేవి 24:10–16; 23; 1 రాజులు 21:13; అపో.కా.7:5,8) ఈనియమాలను బట్టి దేవుని యొక్క సన్నిధి పాళెములోపలే ఉందని నిర్ధారించబడినది. అపవిత్రమైన దానిని దేనినైనా దేవుడు చూచుటకు ఇష్టపడడు కావున, అపవిత్రమైనవన్నియు పాళెము వెలుపల పారవేయవలసియున్నది (సంఖ్యా 5:3; ద్వితియో 23:14).

యేసు యెరూషలేము వెలుపల సిలువ మీద శ్రమనొందెను (యోహా 19:17–20) ఆ విధముగా ఆయన అవమానించబడెను (హెబ్రి 12:2). దేవుని నామమును దూషించెను లేక అపహాస్యము చేసెనని ఆయనను ఇశ్రాయేలీయులు నిందించి ఆయనను పట్టణము యొక్క గోడ వెలుపల మరణ శిక్షను అమలు చేసిరి (మార్కు 14:63, 64; లేవీ 24:11, 16 కూడా చూడుడి). యేసును అవమానమునకు గురి చేసి అపవిత్రునిగా లేక అసభ్యకరమైన వ్యక్తిగా భావించి పాళెమునకు వెలుపల హింసించగా ఆయన వాటినన్నింటిని భరించెను (హెబ్రి 12:2; 13:3 కూడా చూడుడి). ఈ విధమైన చోటునే మోషే కూడా “ఐగుప్తు ధనము కంటె క్రీస్తు విషయమైన నింద గొప్ప భాగ్యమని ఎంచుకొనెను” (హెబ్రి 11:26).

అయితే ఇప్పుడు హెబ్రి విశ్వాసులు దేవుని యొక్క సన్నిధి పాళెము వెలుపల ఉన్నట్లు భావిస్తున్నారు. యేసు పాళెము వెలుపల ఉండెను. అనగా ఆయన పొందిన అవమానమును వారు కూడా భరించుటయే గాక, ఆయన యొద్దకు వెళ్ళుటకు సిద్ధపడియున్నారు (హెబ్రి 13:13). అలనాడు ఇశ్రాయేలీయులు దేవుని సన్నిధిని కోరినవారు పాళెము వెలుపల అరణ్యములో ఉన్న ఆయన గుడారమునకు వెళ్ళినట్లు (బంగారు దూడ విగ్రహము తాలూకు చెలరేగిన పోరాటములో మోషే దేవుని యొక్క గుడారమును వారి మధ్య నుండి తీసివేసి పాళెము వెలుపల గుడారమును వేసినట్లు

(నిర్గమ 33:7) బంగారు దూడ విగ్రహమును తయారు చేసుకొనినప్పుడు ఇశ్రాయేలీయులు దేవునిని తిరస్కరించినట్లు యేసు విషయములో అవిశ్వాసులు చూపించుట ద్వారా వారు దేవునిని కూడా తిరస్కరించారని దాని భావమైయున్నది. (నిర్గమ 32, 33) ఆ విధముగా అవమానము మరియు శ్రమలతో కూడిన మార్గము దేవుని యొద్దకు నడిపించే మార్గమైయున్నదనే విషయాన్ని విశ్వాసులు మరచిపోవలదు.

"విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసును వెంబడించమని తన విశ్వాసులను పౌలు ఆహ్వానించుచున్నాడు" (హెబ్రీ 12:12). వారు ఇప్పుడు ఎదుర్కొనుచున్న శ్రమలు ఏదో కొద్ది కాలమునకు మాత్రమే ఉండేవనియు సహనముతో ఎటువంటి అనుమానములేనటువంటి విశ్వాసముతో శ్రమలు ఎదుర్కొనిన యెడల అది "నీతియను సమాధానకరమైన ఫలమునిచ్చును" (హెబ్రీ 12:11) అని దేవుని వాక్యము వాగ్దానము చేయుచున్నది. రాబోవు పట్టణమునకు శిల్పియు మరియు నిర్మాతయైన దేవుని పట్టణము కొరకు ఇపుడు విశ్వాసులు అవి నీతిమయమైన పట్టణమును లేక శిఖరమును విడిచి పెట్టుచున్నారు. (హెబ్రీ 13:14; 11:10, 16).

**పాళెము వెలుపల యేసును అనుసరించడమంటే నీకు కలిగిన భావమేమిటి? యేసునందున్న విశ్వాస జీవితమును బట్టి నీకు ఎదురయ్యే తిరస్కారము ఏమిటి?**

**శుక్రవారం** **మార్చి 25**

## అదనపు అధ్యయనము

"పరిశుద్ధాత్మ దిగి వచ్చిన తరువాత విశ్వాసులు పరిశుద్ధులతో వారికి కలిగిన తియ్యని సహవాసమునకై వారు ఎంతగానో ఆనందించారు. వారు ప్రేమతో నిండినవారై నిస్వార్థముగా వ్యవహరిస్తూ తమ్మును తాము రిక్తులుగా ఎంచుకొని సత్యము కొరకు నిలువబడిరి. అనుదినము వారు ఒకరితో ఒకరు అనుభవించిన సహవాసములో క్రీస్తు యొక్క ప్రేమను బయలుపర్చారు మరియు ఆనందించారు. నిస్వార్థమైన మరియు దయతో కూడిన మాటలు క్రియలను బట్టి వారి హృదయాలో ప్రేమ ఉద్భవించినది.

అయితే క్రమేణ ఒక మార్పు సంభవించినది. విశ్వాసులు ఇతరులలో ఉన్న బలహీనతలను గూర్చి వెదకుట ప్రారంభించారు. వారు చేసిన పొరపాట్లను బట్టి నిర్దాక్షిణ్యముగా నిందలు వేయడం మొదలు పెట్టారు. రక్షకుడు మరియు ఆయన ప్రేమ కనుమరుగైపోయినది. బహిరంగముగా జరగవలసిన ఆచార వ్యవహారములకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ, విశ్వాసమును ఒక సిద్ధాంతముగా ఎంచుకొని పాటించుటలో దానికున్న

ప్రాధాన్యతకు విలువనివ్వడం మానివేసారు. ఇతరులను విమర్శించాలనే ఉత్సాహములో వారు వ్యక్తిగత దోషములను మరచిపోయారు. క్రీస్తు వారికి అనుగ్రహించిన సహోదర ప్రేమను తెలియని పరిస్థితి ఏర్పడినది. వారి జీవితములలో నుండి సంతోషము. ఆనందము వెడలిపోతున్నాయని వారు గుర్తించలేకపోయారు.వారి హృదయములలోనికి దేవుని ప్రేమను మూసివేయుట వలన చీకటి మార్గములో నడవవలసిన పరిస్థితి వారికి ఎదురవుతుంది.

"సంఘములో సహోదర ప్రేమ మసకబారిపోతుంటే, గమనించిన యోహాను ప్రేమను గూర్చి తరచూ గుర్తు చేసేవాడు. ఆయన క్రైస్తవ సంఘాలకు వ్రాసిన పత్రికలలో ఈ తలంపు చాలా స్పష్టముగా కనిపిస్తుంది. "ప్రియులారా మనము ఒకనినొకడు ప్రేమింతము. ఏలయనగా ప్రేమ దేవుని మూలముగా కలుగుచున్నది. ప్రేమించు ప్రతివాడును దేవుని మూలముగా పుట్టిన వాడై దేవుని ఎరుగును. దేవుడు ప్రేమాస్వరూపి, ప్రేమలేనివాడు దేవుని ఎరుగడు" (1యోహాను 4:7,8) మన పాపములను క్షమించు నిమిత్తమై దేవుడు తన ఏకైక కుమారుని మనకనుగ్రహించెను. దేవుడు మనలను అంతగా ప్రేమించిన యెడల మనము కూడా ఒకరినొకరు ప్రేమించుకొనబద్ధులమైయున్నాము" –ఎలెన్ జి వైట్, అపొ.కా. పుటలు 547, 548.

## చర్చనీయాంశములు

1. క్రైస్తవ జీవితము అంటే సర్వసాధారణముగా విశ్వాసికిని మరియు యేసుకును మధ్య ఉన్న వ్యక్తిగత సంబంధము మీద ఆధారపడి యుంటుందని అనుకుంటారు. అది క్రైస్తవ జీవితములో ఒక భాగము మాత్రమే. మనలను ఒక గుంపుగా దేవుడు నడిపిస్తున్నాడు అనే విషయము ఎందువలన అంత ప్రాముఖ్యమైనది? ఒక గుంపుగా ఉన్న విశ్వాసులలో నా పాత్ర లేక నా బాధ్యత ఏమిటి?

2. సమాజములో సహోదర ప్రేమ చాలా బలముగా ఉన్నదనుటకు సూచనలు ఏమిటి? మీ సబ్బాతు బడి తరగతి గదిలో ఒక జాబితాను తయారు చేయుటకు సిద్ధపడుడి.

3. నిజమైన పహోదర ప్రేమ అంటే ఏమిటి? దానిలో ఉన్న లక్షణాలు మరియు ఫలితములు ఏమిటి? అబద్దపు సహోదర ప్రేమను ఏవిధముగా తెలుసుకొనగలవు?

❖❖❖

## పెద్దల సబ్బాతుబడి పాఠములు

# 2022 రెండవ త్రిమాసము

ఈ త్రిమాసములో మనము ఆదికాండము నుండి కొన్ని పాఠాలు చదువుకొనబోవుచున్నాము. అందులో మన ఆరంభములను గూర్చి, అనేకమైన విషయాలను గూర్చి అధ్యయనము చేయబోవుచున్నాము. ఈ పాఠము రచయిత "జాక్వియస్ డే ఖాన్"

## 1 పాఠం - సృష్టి

ఈ వారమునకు సంబంధించిన అంశములు

**కంఠత వచనం "......................................" ఆది 1:1**

ఆదివారం : సృష్టికర్తయైన దేవుడు (కీర్తన 100:1-31)

సోమవారం : సృష్టి (ఆది 1:31)

మంగళవారం : విశ్రాంతి దినము సబ్బాతు (ఆది 2:2,3).

బుధవారం : మానవుని సృష్టి (ఆది 1:26-29)

గురువారం : మానవుని విధులు (ఆది 2:15-17)

సబ్బాతు తలంపు-మన విమోచనవలె, మన సృష్టి కూడా దేవుని నుండి వచ్చిన ఒక వరమైయున్నది.

## 2వ పాఠం - పతనము

**కంఠత వచనం "......................................" ఆది 3:15**

ఆదివారం : సర్పము (ప్రకటన 3:1, 2)

సోమవారం : నిషేధించబడిన ఫలము (ఆది 3:1-6)

మంగళవారం : దేవుని యెదుట దాగుకొనుట (ఆది 3:7-13)

బుధవారం : సర్పము యొక్క స్థితి (ఆది 3:15)

గురువారం : మానవుని భవితవ్యం (ఆది 3:15-24)

సబ్బాతు తలంపు : పతనమైన మానవునికి ఆది 3:15లో ఒక నిరీక్షణ కనిపిస్తున్నది.

SEVENTH - DAY
**ADVENTIST**
CHURCH



SUBHAVAARTHA
TELEVISION

**బైబిల్ అంటే... కేవలం ఒక మతానికి లేదా ఒక విశ్వాసానికి పరిమితమైన గ్రంథం కాదు.**

# ఎడ్వెంటిస్టుల ప్రార్థనా పిలుపు

# ADVENTISTS PRAYER CALL MINISTRY

వాలంటీర్స్ / పాస్టర్లు సభ్యులను దర్శించు సమయమందు,
వారి ప్రార్థనా విన్నపములను ఈ నంబర్ **9963467040** కి
ఫోన్ చేసినచో వెంటనే వారి కొరకు ప్రార్థన చేయబడును

**ప్రార్థన సమయం :** ఉదయం 10 గంటల నుండి
సాయంత్రం 5 గంటల వరకు



పాస్టర్ షడ్రక్ సామ్యేల్ గారిచే "లేఖనాలు పరిశోధించుడి"
కార్యక్రమము ప్రతి సోమవారం సా॥ గం॥ 7.30 ని॥ల
నుండి గం॥ 8.30 ని॥ల వరకు. సెల్ : 09444448864



పాస్టర్ జి.ఎలీషారావు గారు
సెల్ : 9491708701

## "దేవుని నిజమైన వెలుగు"

కార్యక్రమము ప్రతి శనివారం
ఉ॥ 7 గం॥ల నుండి
ఉ॥ 7.30 గం॥ల వరకు



పాస్టర్ విజయ్ చెరుకూరి గారు
సెల్ : 7093131171



**డా॥ శరత్ బాబు గారిచే "కడవరి కాలం" కార్యక్రమము**
ప్రతి సోమవారం సా॥ 6 గం॥ల నుండి 6.30 ని॥ల వరకు
ప్రతి శుక్రవారం(తెల్లవారుజామున) ఉ॥ 2.30 ని॥ల నుండి 3 గం॥ల వరకు
సెల్ : 080 - 55259395

పై వర్తమానములు శుభవార్త టెలివిజన్ ఛానల్‌లో వీక్షించండి! ఆశీర్వాదాలు పొందండి!!



Pr. G. Elisha Rao
Cell :9491708701

## GOD'S TRUE LIGHT

*(English With Hindi Translation)*

**SUBHSANDESH TELIVISION**

*Every Thursday Morning 6:30 - 7 : 00*



Pr. Vijay Cherukuri
Cell :7093131171